RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 245 ఆదివారం, సెప్టెంబర్ 20, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

అనర్హత తీర్పుపై

సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్



హైదరాబాద్ :
ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువ రించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేశారు.బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

వరంగల్ కొత్త ఎయిర్‌పోర్టుకు
పేరు సూచించండి

- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక



హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.మూడు ప్యాకేజీల్లో పనులువిమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

సెప్టెంబర్ 21, 22 తేదీల్లో చిత్తూరు జిల్లాలో సీఎం
చంద్రబాబు పర్యటన



చిత్తూరు జిల్లా, సెప్టెంబర్ 19 :
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు) సెప్టెంబర్ 21, 22వ తేదీల్లో రెండు రోజుల పాటు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 21వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు సీఎం హాజరుకానున్నారు. బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం తుమ్ని గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు.హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొనున్న సీఎం..తుమ్ని నుంచి గుండిశెట్టిపల్లి వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ దగ్గరకు సీఎం చంద్రబాబు వెళ్తారు. అనంతరం హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువ వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే, కుప్పం మున్సిపాలిటీ తంబిగానిపల్లిలో రైతు బజార్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. కుప్పం కొత్తపేటలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అలాగే, పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాల గ్యాలరీని సీఎం సందర్శించనున్నారు. సెప్టెంబర్ 21వ తేదీ రాత్రి కుప్పం రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత కుప్పం రైల్వేస్టేషన్‌లో దాదర్ పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు సర్వీసును ప్రారంభిస్తారు.ట్రైన్ నంబర్ 11005 దాదర్ -- పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు ఫ్లాగ్‌ఆఫ్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. సెప్టెంబర్ 22వ తేదీన శాంతిపురం మండలంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ నూపీ ప్రాజెక్టులకు శ్రీకారం చుడతారు. జుజ పౌల్ట్రీ షెడ్లను ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 22వ తేదీ సాయంత్రం చిత్తూరు జిల్లా తుమ్ని హెలిప్యాడ్ నుంచి బెంగళూరుకు సీఎం ప్రయాణించనున్నారు. బెంగళూరు నుంచి విమానంలో విజయవాడకు చేరుకుంటారు. ఆరోజు సాయంత్రం 6.20 గంటలకు ఉండవల్లి నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు.

రైతులకు కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై
కేటీఆర్ విమర్శలు



వనపర్తి, సెప్టెంబర్ 19: జిల్లాలోని పెబ్బేరు పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. వనపర్తి జిల్లా పెబ్బేరులో రైతులతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడం, లోఓల్టేజ్, తరచూ విద్యుత్ కోతలతో మోటార్లు కాలిపోతున్నాయని తన దృష్టికి తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు రెండు సబ్‌స్టేషన్లకు రైతులతో కలిసి వెళ్లామని.. అక్కడ అధికారులు సరైన సమాధానం చెప్పలేక పోయారని అన్నారు. ప్రకృతి సమృద్ధిగా నీళ్లు ఇచ్చినా రైతులకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని కేటీఆర్ పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌లు, చెరువులు నింపడంతో పాటు వరదలు వచ్చినప్పుడు నీటిని మళ్లించి రైతులకు అందించేవారమని చెప్పారు.కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించడం లేదని కేటీఆర్ ఆరోపించారు. పోతిరెడ్డిపాడు, వెలుగొండ ద్వారా ఏపీకి నీళ్లు వెళ్తున్నాయని, జూరాలకు ఎగువ నుంచి నీరు లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఏపీకి నీళ్లు వెళ్తున్నప్పుడు తెలంగాణకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కల్వకుర్తి పంపులను రోజుకు రెండు.. మూడు సార్లు ఆన్--ఆఫ్ చేయడం కాకుండా ఒకసారి ఆన్ చేస్తే నిరంతరంగా నడపాల్సిన అవసరం ఉందన్నారు.

బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై
అనర్హత వేటు




హైదరాబాద్, సెప్టెంబర్ 19:
పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని విమర్శించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పార్టీలోకి చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చారని మండిపడ్డారు. దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవి కొనసాగిస్తూనే కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారన్నారు. బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ భూదందా పార్టీలే అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. 'దోచుకోవాలి, దాచుకోవాలి.. పదితరాలకు సరిపోయెంత సంపాదించుకోవాలి. దోచుకుంటున్న పోటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయి' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేసినా కూడా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు మాత్రం తీసుకోవడం లేదని మండిపడ్డారు. మ్యాచ్ ఫిక్సింగ్‌తో రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయన్నారు. అనేక హామీలిచ్చి నెరవేర్చకపోగా ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే పరస్పరం దోపిడీ ఆరోపణలు చేసుకుంటున్నాయని విమర్శించారు. దోపిడీ చేసిన వారిని ఫాంహౌస్‌లకే పరిమితం చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు రాజకీయ అవినీతిపరులను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఎన్నికైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ
కాంగ్రెస్ మార్క్ కరవు

హైదరాబాద్ :మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



జన్వాడ ఫాంహౌస్.. నాలాపై కట్టిన
అక్రమ నిర్మాణమే



రంగారెడ్డి జిల్లా:
శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్ గా ఆరోపణలు) కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం ఈరోజు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి... జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని సంచలన ఆరోపణలు చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లో
పాయికారీ ఒప్పందం



రాజన్న సిరిసిల్ల జిల్లా: హిందూ పండుగలను చులకనగా చూస్తే ఊరుకునేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువల్లో నీళ్లు వదలకపోతే వినాయక విగ్రహాలను రోడ్లపై ఉంచాల్సిన పరిస్థితి వస్తుందని బండి సంజయ్ అన్నారు. పరిస్థితి చేయి దాటకముందే నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ భూముల్లోకి వెళ్లే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. అధికార కాంగ్రెస్ నేతలకు తాము అధికారంలో ఉన్నామనే విషయం గుర్తున్నట్లుగా లేదని బండి సంజయ్ విమర్శించారు. ప్రభుత్వం వద్ద భూదోపిడీకి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెబుతున్నప్పుడు చర్యలు తీసుకునే ధైర్యం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లక్ష కోట్ల విలువైన భూ దోపిడీకి పాల్పడిందని తేల్చేందుకు మూడేళ్లు పట్టిందా? అని నిలదీశారు.ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తలుచుకుంటే మూడు గంటల్లోనే అన్ని ఆధారాలను బయటపెట్టవచ్చని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దోస్తులని విమర్శించారు. భూదోపిడీ అంశాన్ని అడ్డుపెట్టుకుని ఇరు పార్టీలు టైమ్‌పాస్ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు.

గంగమ్మ ఒడిలోకి.. గిరిజన ఆశ్రమ పాఠశాల గణనాథుడు



చౌడాపూర్, సెప్టెంబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ చెరువులో ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. హిందూ సాంప్రదాయాల ప్రకారం గ్రామస్థులు, యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథునికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా గ్రామంలో భక్తి, ఆధ్యాత్మిక భావన పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి ప్రసాదించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గణనాథుని ప్రార్థించినట్లు చెప్పారు.?నిమజ్జన వేడుక సందర్భంగా గ్రామస్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. గణనాథుని ప్రసాదమైన లడ్డూ కోసం భక్తుల మధ్య ఉత్సాహభరితమైన పోటీ నెలకొంది. యువకులు, మహిళలు, చిన్నారులు భక్తి గీతాలు, నృత్యాలతో సందడి చేశారు. అనంతరం గణనాథుని విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి కొత్తపల్లి గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. గంగమ్మ ఒడిలోకి గణనాథుడు చేరిన వేళ భక్తులు “జై బోలో గణేశ్ మహా రాజ్” అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామస్థులు కలిసి గణనాథుని నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించి, భక్తులు క్రమశిక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎలికట్టలో ఘనంగా గణేష్ నిమర్జన వేడుకలు



■ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

షాద్ నగర్,సెప్టెంబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో గణనాథుని నిమర్జన వేడుకలు అత్యంత సంప్రదాయబద్ధంగా, ఘనంగా జరిగాయి. కోలాటాలు, డప్పు చప్పుళ్లు, భజనలతో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని సాగనంపారు.ఈ నిమర్జన వేడుకల సందర్భంగా దేశ సేవ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉచిత లక్కీ డ్రా ద్వారా ఐదుగురు మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశ సేవ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా, ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని మహిళలందరినీ ఒకచోట చేర్చి లక్కీ డ్రా నిర్వహించి కుట్టుమిషన్లు అందించామని చెప్పారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, ఫౌండేషన్ సహ-వ్యవస్థాపకులు సాయి గౌడ్, ఎలికట్ట గ్రామ యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలో ఉద్రిక్తత

దళితులపై కత్తులతో దాడి

■ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్



యాలాల్, సెప్టెంబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) : మాదిగలపై కత్తులతో దాడి చేసిన బీసీలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి, తక్షణమే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని వారు కోరారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం గంగసాగర్ గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత, ఆందోళనకర పరిస్థితులు చోటుచేసుకున్నాయి. గ్రామంలో అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాల్సిన వినాయక నిమజ్జన వేడుకలు కొందరి కుల అహంకారం వల్ల రక్తసిక్తమయ్యాయి. గ్రామస్తులందరూ ఐక్యంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలసిన తరుణంలో కొందరు వ్యక్తులు కావాలనే కుల వివక్షను ప్రదర్శించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. గణేష్ నిమజ్జన ఊరేగింపు వేడుకల సమయంలో, కొందరు వ్యక్తులు అక్కడికి వచ్చిన మాదిగ జాతి ఆడబిడ్డలను ఉద్దేశించి అత్యంత హీనంగా, అసభ్యకరంగా డాన్స్ చేస్తూ వేధింపులకు పాల్పడ్డారు. పవిత్రమైన వేడుకలో జరుగుతున్న ఈ తప్పును, కుల వివక్షతో కూడిన ఈ చేష్టలను చూసి సహించలేక దళిత యువకులు వారిని ప్రశ్నించడం, అలా ఎందుకు చేస్తున్నారని నిలదీయడం జరిగింది. మాదిగ జాతి కొడుకులు మమ్మల్ని ప్రశ్నిస్తారా అంటూ దురుసుగా ప్రవర్తిస్తూ బీసీ వర్గానికి చెందిన వ్యక్తులు తీవ్రమైన కక్ష పెంచుకున్నారు. పథకం ప్రకారం గ్రామం లోని మాదిగలపై సమూహంగా దాడికి దిగారు. ఈ దాడిలో నిందితులు అత్యంత పాశవికంగా వ్యవహరించి మాదిగ సోదరులపై కత్తులతో విచక్షణారహితంగా దాడులు చేశారు. ఈ క్రూరమైన దాడిలో ఆనంద్ మాదిగ చేతిపై కత్తితో దాడి చేయడంతో చేతికున్న నరాలు పూర్తిగా తెగిపోయాయి. ఈ ఘర్షణలో ఆనంద్‌తో పాటు మదయ, శివకు మార్ అనే వ్యక్తులకు కూడా తీవ్రమైన గాయా లయ్యాయి. పండుగ వాతావరణంలో సాటి మనుషులపై ఈ రకమైన ప్రాణాంతక దాడి జరగడంతో గంగసాగర్ గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

బాధితులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు

గ్రామంలో మాదిగలపై కత్తులతో దాడికి పాల్పడిన బీసీ వర్గానికి చెందిన నిందితులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ దళిత సంఘాలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ ఈ ఘటనను సీరియస్‌గా పరిగణించి, తక్షణమే స్పందించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని కోరారు.

గ్రామాల్లో కులాల మధ్య చిచ్చుపెట్టి, అభంశుభం తెలియని వారి పై భౌతిక దాడికి దిగుతున్న కుల అహం కారులను ఉపేక్షించకూడదని నాయకులు స్పష్టం చేశారు.

గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

దాదాపూర్ లో తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



దోమ, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా దోమ మండలం దాదాపూర్ గ్రామంలోని పీఎంశ్రీ పాఠశాలలో డెబ్బెవ ఎస్జీఎఫ్ తాలూకా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వెంకట్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామా హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరనాథ్ తో కలిసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామా మాట్లాడుతూ.. విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, క్రీడల్లో తమ ప్రతిభను పూర్తిగా ప్రదర్శించి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరనాథ్ మాట్లాడుతూ, మన దాదాపూర్ గ్రామంలో తాలూకా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, మన పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాల ని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి వెంకట్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామా, ప్రధానో పాధ్యాయులు అమరనాథ్, సర్పంచ్ కృష్ణవేణి, ఉప సర్పంచ్ సంతోష్, కొత్తపల్లి చిన్నయ్య, పాఠశాల చైర్మెన్ అనసూయ గౌడ్, వార్డు సభ్యులు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అక్రమాలు

■ కార్యదర్శి తీరుపై ఎంపీడీఓకు గ్రామస్థుల ఫిర్యాదు..

■ నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు

■ ఎంపీడీఓ ముందే గ్రామస్థులను బెదిరించిన కార్యదర్శి

■ విచారించి న్యాయం చేస్తామన్న ఎంపీడీఓ



దోమ, సెప్టెంబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా దోమ మండలం రాకొండ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ తీవ్ర వివాదాస్పదమైంది. అర్హులైన లబ్ధిదారులకు కాకుండా, అనర్హులకు ఇండ్లు కేటాయించేలా తప్పుడు నివేదికను ఉన్నత అధికారులకు సమర్పించారంటూ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి (ఎంపీడీఓ) కు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత కొన్ని రోజుల కిందట రాకొండ గ్రామ పంచాయతీకి ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న సదరు అధికారి... ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ సభ్యులకు గానీ, గ్రామ ప్రజలకు గానీ కనీస సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన ఇష్టానుసారంగా జాబితా తయారుచేసి ఉన్నత అధికారులకు సమర్పించడంతో, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని వాపోయారు.

కార్యదర్శి దురుసు ప్రవర్తన...

ఈ అవకతవకలపై గ్రామస్థులు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో చర్చిస్తుండగా... అక్కడే ఉన్న పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. “నా ఇష్టం వచ్చినట్టు చేస్తా.. మీరేం చేయగలరో చేసుకోండి” అంటూ అత్యంత దురుసుగా ప్రవర్తించాడని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల ముందే ప్రజలను బెదిరించేలా మాట్లాడిన కార్యదర్శిపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీడీఓ హామీ..

గ్రామస్థుల ఫిర్యాదుపై ఎంపీడీఓ స్పందిస్తూ... తప్పుడు నివేదిక వ్యవహారంపై సోమవారం హౌసింగ్ ఏఈ తో చర్చించి, అర్హులైన నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గ్రామస్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన కార్యదర్శి తీరుపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసు సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) : వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని వారికి రైన్ కోట్లు అందజేశారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాల మేరకు శనివారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డి.జానకి పోలీసు సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వర్షాలు ప్రతికూల వాతావరణంలోనూ పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో సిబ్బంది పడుతున్న ఇబ్బట్లు తొలగించేందుకు, వారికి అవసర మైన రక్షణ పరికరాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల రక్షణతో పాటు పోలీసుల ఆరోగ్యం, భద్రతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

రహదారులు, ట్రాఫిక్, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది రైన్ కోట్లను వినియోగించి సురక్షితంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసులకు మెరుగైన వాతావరణం కల్పించడానికి జిల్లా శాఖ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దానం యూటర్న్ ఎమ్మెల్యే సభ్యత్వ రద్దుపై సుప్రీం కోర్టులో పిటిషన్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే కేవియట్ దాఖలు చేశారు.ప్రపంచ పటాలు

బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్‌లోకి ఫిరాయించి అనర్హత వేటుకు గురైన దానం నాగేందర్ యూటర్న్ తీసుకున్నారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా, ఉప ఎన్నికకు సిద్ధమేనని ప్రకటించిన దానం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అత్యున్నత ధర్మాసనంలో శనివారం ఆయన పిటిషన్ వేశారు.ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒక్కరోజులోనే మాట మార్చారు. అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని, సుప్రీం కోర్టుకు వెళ్లే ఆలోచన లేదని, ఉప ఎన్నికకు సిద్ధమేనని పేర్కొన్న ఆయన శనివారం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తనపై అనర్హత వేటును ఆయన సవాల్ చేశారు. ఖైరతాబాద్ నుంచి తన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేస్తూ శుక్రవారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు దానం. కాగా, ఇదే కేసులో హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినట్టు నిర్ధారించింది. ఆయనను అనర్హుడిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, అదే పార్టీలో కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు.సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆయన కాంగ్రెస్ తరఫున పోటీ చేయడం ద్వారా బీఆర్ఎస్ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్టేనని ధర్మాసనం తేల్చి చెప్పింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23న కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని 2(1)(ఏ)తోపాటు ఆర్టికల్ 191(2) ప్రకారం ఎమ్మెల్యే పదవికి అనర్హుడని ప్రకటించింది.

పరిశీలించండిఆర్టికల్ 191(2) ప్రకారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుపై రాష్ట్ర

శంషాబాద్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

హైదరాబాద్ శివారు శంషాబాద్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాలమాకుల వద్ద వేగంగా వెళ్తున్న ఇన్నోవా కారు అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందారు. మరొకరు గాయపడ్డారు.మృతులను ఎస్టీ (లంబాడ) సామాజిక వర్గానికి చెందిన వ్యాపారవేత్త కేతావత్ లింబ్యా (54), కేతావత్ జమున (45), కత్రావత్ మాన్‌సింగ్ (48), కేతావత్ వాస్రం(45)గా గుర్తించారు. వీరంతా తమ స్వగ్రామమైన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం మెట్టుగడ్డతండా నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అశోక్ తీవ్రంగా గాయ పడ్డారు.కాగా, ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

■ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్



?కుల్కచర్ల, సెప్టెంబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి, హోంవర్క్, పాఠశాలలో మౌలిక వసతుల గురించి చర్చించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సంయుక్త కృషి ఎంతో కీలకమని, పిల్లల చదువుపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోస్గి సంతోష, ముఖ్య అతిథి సర్పంచ్ గంగాపురం శకుంతల కేశవులు, అంజన్న, వెంకటయ్య, గోపాల్, కృష్ణయ్య, రఘు, కేశవులు, రమేష్, ప్రవీణ్, తిరుపతమ్మ, అనురాధ, భారతమ్మ, హంసమ్మ, లలిత, రేణుక,

శిరీష, చంద్రమ్మ, లక్ష్మి, చుక్కమ్మ, లలిత, సత్యమ్మ, సుక్కమ్మ, గున్నమ్మ బాల య్య, చందు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు
రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్



సమస్యలను ఎత్తి చూపే వార్తలను కవరేజ్ చేయాలి..సాగునీటి కష్టాలు, ఎల్‌నినో కష్టాలతో మాకు సంబంధం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది..మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ప్రతిపక్ష పార్టీ నాయకులుగా మా బాధ్యతఅని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు.. కాలం తెచ్చిన కరువు కాదు..నీళ్లు, కరెంట్, విషయంలో ప్రభుత్వం చేతులు ఎత్తేసింది..ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.శ్రీశైలం నుంచి తెలంగాణ 84 ఎఎ నీళ్లు వాడుకున్నారని చెప్పారు.. పాలమూరు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా మాత్రమే శ్రీశైలం నీళ్లు వాడుకోవచ్చు.. పాలమూరును పట్టించుకోకుండా పడావు పెట్టారు.. కేవలం కల్వకుర్తి నుంచి ల ఎత్తిపోయడం సాధ్యం కాదు.. లు మాత్రమే కల్వకుర్తి నుంచి ఎత్తిపోశారు.. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో భాగంగా ఎల్లూరు పంపు హౌస్ మోటార్లు సరిగా నడపడం లేదన్నారు.అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టు ఎండిపోయేలా..కాంగ్రెస్ ప్రభుత్వ ం వచ్చాక కృష్ణ నీళ్లను అతి తక్కువ వాడు కున్నది అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణ నీళ్లను అతి తక్కువ వాడుకున్నారు..28 శాతం నీళ్లను మాత్రమే వాడుకున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం, నీటి పారుదల శాఖ మంత్రి విఫలం అయ్యారు..3 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చి.. నీళ్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంకు అప్పగిస్తే నడపడం చేతకావడం లేదు..ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దగా..

అభివృద్ధిని గాలికి వదిలేసి..
అబద్ధాలకే పరిమితమైన ఎమ్మెల్యే

■ అభివృద్ధి చేసింది బిఆర్ఎస్.. క్రెడిట్ మాత్రం కాంగ్రెస్ పార్టీది...

■ కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు..

■ డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కాంగ్రెస్ కే చెల్లుతుంది

■ సోషల్ మీడియా సోకులు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టు..

■ కెసిఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు..

■ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి, సెప్టెంబర్ 20 (తెలంగాణ డైలీ న్యూస్) : ?తెలంగాణ రాజకీయ రంగంలో ప్రస్తుతం మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. వికారాబాద్ జిల్లాలోని కీలక నియోజకవర్గమైన పరిగిలో అభివృద్ధి ఎజెండాగా రాజకీయాలు పూర్తిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అవలంభిస్తున్న విధానాలపై, ఆయన చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అత్యంత ఘాటుగా, విరుచుకుపడ్డారు. “అయ్యా ఎమ్మెల్యే.. మీకేమైనా సోయి ఉందా సొంత నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి, తెలంగాణ సాధించిన మహానుభావుడు, తొలి ముఖ్యమంత్రి, దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపిన మహాపురుషుడు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి నీకు ఎక్కడిది” అంటూ ఆయన సంధించిన ప్రశ్నలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలలోనూ, సోషల్ మీడియాలోనూ సంచలనం సృష్టిస్తున్నాయి. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. ?తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానుభావుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలిపిన మహా పురుషుడు కేసీఆర్ అని కొప్పుల మహేష్ రెడ్డి కొనియాడారు. అలాంటి ఉద్యమ నేతను, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించిన కేసీఆర్‌ను విమర్శించే స్థాయి, అర్హత ప్రస్తుత ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. సొంత నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసి, కేవలం రాజకీయ లబ్ధి కోసం, కాలక్షేపం కోసం ఇష్టానుసారంగా మాట్లాడటం మానుకోవాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ?గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజక వర్గంలో మంజూరు చేయించి, ప్రారంభించిన అభివృద్ధి పనులను కూడా ఇప్పుడు తానే చేసినట్లుగా ప్రస్తుత ఎమ్మెల్యే తన ఖాతాలో వేసుకుంటున్నారని మహేష్ రెడ్డి మండిపడ్డారు. ?నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా డబుల్ రోడ్డు వేయిస్తామని గొప్పలు చెబుతున్నారని, కానీ ఎమ్మెల్యే అయిన తర్వాత ఏ ఒక్క గ్రామానికైనా కొత్తగా డబుల్ రోడ్డు నిర్మించారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరకు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

గ్రామ గ్రామాన బీఆర్ఎస్ అభివృద్ధి పనులే సాక్ష్యం

పరిగి నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లి పరిశీలించినా, అక్కడ ప్రజలకు కళ్లముందు కనిపిస్తున్నది గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులేనని మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, మిషన్ భగీరథ నీరు, రైతు వేదికలు, కరెంట్ సబ్ స్టేషన్లు ఇలా ప్రతి రంగంలోనూ బీఆర్ఎస్ హయాంలోనే అద్భుతమైన ప్రగతి సాధించబడిందని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా, కొత్తగా సాధించిందేమీ లేదని, కేవలం గతంలో తాము పూర్తి చేసిన, ప్రారంభించిన పనుల చుట్టూ తిరుగుతూ ప్రచారాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు.

బీఆర్ఎస్ సర్పంచ్‌లపై వివక్ష చూపుతున్న.. ఎమ్మెల్యే

గతంలో తాను పరిగి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఏనాడూ రాజకీయ పక్షపాతం చూపలేదని స్పష్టం చేశారు. అధికార పార్టీకి చెందిన సర్పంచులతో పాటు, ప్రతిపక్ష పార్టీల మద్దతుతో గెలిచిన సర్పంచులకు సైతం ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా సమానంగా నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సంపూర్ణంగా కృషి చేశానని ఆయన తేల్చిచెప్పారు.కానీ నేడు మీ పాలనలో మాత్రం కేవలం రాజకీయ కక్షలతో బీఆర్ఎస్ సర్పంచ్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలకు నిధులు రాకుండా అడ్డుకుంటూ, అభివృద్ధిని కుంటుపరుస్తున్నారని ధ్వజమెత్తారు. వివక్ష పూరిత రాజకీయాలు మానుకుని, ఇప్పటికైనా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేకు బహిరంగ సవాల్

గడిచిన కాలంలో పరిగి ఎమ్మెల్యే హోదాలో మీరు ఎక్కడైనా, ఏ ఒక్క గ్రామంలోనైనా మీ సొంత కృషితో కొత్తగా చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు చేశారా? అని కొప్పుల మహేష్ రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. దమ్ముంటే తాను చెప్పిన కాలంలో తాము చేసిన అభివృద్ధి ఎంత, మీరు చేసిందేమిటో బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ చేశారు. కేవలం సోషల్ మీడియాలో డబ్బాలు కొట్టుకోవడం, అబద్ధపు ప్రచారాలు చేయడం మినహా నియోజకవర్గంలో ఒరిగిందేమీ లేదని ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఫోర్ లైన్ రోడ్ల వెనుక అసలు రహస్యం ఏమిటి?

లాల్ పహాడ్ నుండి పరిగి వరకు, అలాగే పరిగి నుండి వికారాబాద్ వరకు నిర్మిస్తున్న ఫోర్ లైన్ రోడ్ల గురించి ఎమ్మెల్యే చేస్తున్న ప్రచారాన్ని మహేష్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. ఈ రోడ్లు ఎమ్మెల్యే ఏదో ప్రత్యేకంగా పోరాడితే వచ్చినవి కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత స్వలాభం కోసం, కొడంగల్‌లో ఉన్న తన బంధువులు, అల్లుడికి సంబంధించిన కంపెనీలకు పెట్టుబడులు రావాలనే ఉద్దేశంతోనే ఫోర్ లైన్ రోడ్లు నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. ?అసలు విషయం దాచిపెట్టి, ప్రజలను మోసం చేయడానికి తామే ఏదో సాధించామని చెప్పుకోవడానికి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, ఇందుకు సిగ్గుండాలని హితవు పలికారు.

సాగునీరు, ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత మీకు లేదు..

మైక్ దొరికితే చాలు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు అని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే, ఆ ప్రాజెక్టు నిర్మించేందుకు తాను ఎంతగానో కృషి చేశానని గప్పాలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందవలసిన సాగునీటిని తన గురువు చంద్రబాబు నాయుడు ద్వారా ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్నారని, దీనిపైన ఎందుకు మాట్లాడటం లేదని ఆయన నిలదీశారు. నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పలేక కేవలం అబద్ధాలు మాట్లాడటమే నీ పనిగా పెట్టుకున్నావు తప్ప, ఏ ఒక్కనాడు కూడా నిజాలు మాట్లాడలేదు.. నువ్వు మాట్లాడే అబద్ధపు మాటలన్నీ పరిగి ప్రజలు గమనిస్తున్నారన్నారు.

కాంగ్రెస్ నాయకులవన్నీ పచ్చి అబద్ధాలు..

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టుకతోనే భూస్వామి, ప్రాజెక్టుల కింద కోల్పోయిన భూముల ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బులతోనే ఎర్రవల్లిలో ఫామ్‌హౌస్ కొనుక్కుని అక్కడ వ్యవసాయం చేసుకుంటున్నారని మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. ?సీఎం రేవంత్ రెడ్డితో సహా మీ పార్టీ ఎమ్మెల్యేల భూముల గురించిన ఆరోపణలను ప్రస్తావిస్తూ.. మొదట వెయ్యి ఎకరాలన్నారు, తర్వాత 400 ఎకరాలన్నారు, ఇప్పుడు వచ్చేసరికి 67 ఎకరాలు అంటున్నారు అంటూ ఎద్దేవా చేశారు. సిగ్గులేని మాటలు మానుకుని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ఇతర హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

భూ సేకరణ పేరుతో రైతుల పొట్ట కొడుతున్న - ఎమ్మెల్యే

?రైతుల పొట్ట కొట్టి, కోట్లకు కోట్లు కమిషన్లు తీసుకుంటూ, ధనార్జనే ధ్యేయంగా రైతులను రోడ్డుపాలు చేస్తూ దౌర్జన్యంగా భూములను లాక్కొని ముఖ్యమంత్రి చేతిలో పెడుతున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ?పరిగి నియోజక వర్గంలో ఎమ్మెల్యే అయిన తర్వాత నువ్వు ఎన్ని వేల ఎకరాలు మీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి అప్పచెప్పావో రాష్ట్ర ప్రజలందరూ కళ్లారా చూస్తూనే ఉన్నారని దుయ్యబట్టారు.?అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రస్తుత ఎమ్మెల్యేకు లేదని తేల్చిచెప్పారు.


వచ్చే ఎన్నికల్లో తరిమి కొట్టడం ఖాయం..

పరిగి నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ ఎన్నో రకాల మాయ మాటలు చెప్పి మోసం చేశారని, ఇప్పటివరకు ఏ గ్రామానికైనా ఏదైనా మంచి పని చేశారా అని నిలదీశారు.

సోషల్ మీడియాలో సోకులు పడదామని, ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా, సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకున్నా ప్రజలు ఎవ్వరూ నిన్ను నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు.

రాబోయే ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని తీవ్రంగా తిరస్కరించి, తరిమి కొట్టడం ఖాయమని కొప్పుల మహేష్ రెడ్డి గట్టిగా హెచ్చరించారు.

పిల్లల్లో నిద్ర సమస్యలు ఎందుకు వస్తాయి
ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి



పిల్లల్లో నిద్ర సమస్యలు కేవలం ఎక్కువగా తెరలను చూడడం లేదా సమయానికి నిద్రించడానికి ఇష్టపడకపోవడం వల్లే వస్తాయని భావించకూడదు. శరీరంలోని జీవ గడియారం, నిద్ర అవసరం, వెలుతురు ప్రభావం, భావోద్వేగ ఉద్రిక్తత, రోజువారీ అలవాట్లలో స్థిరత్వం వంటి అనేక అంశాలు పిల్లల నిద్రను ప్రభావితం చేస్తాయి. వీటిలో పదేపదే మార్పులు చోటుచేసుకుంటే పిల్లలకు నిద్ర పట్టడం, నిద్రలో కొనసాగడం లేదా ఉదయం ఉత్సాహంగా మేల్కొనడం కష్టమవుతుంది. ముఖ్యంగా రాత్రి వేళ ప్రకాశవంతమైన వెలుతురు శరీరంలో నిద్రకు సంకేతమిచ్చే మెలటోనిన్ హార్మోన్ విడుదలను తగ్గిస్తుంది. ఆటలు ఆడడం, చిన్న వీడియోలు చూడడం వంటి ఉత్తేజపరిచే కార్యక్రమాలు నిద్రకు ముందు మెదడును మరింత చురుకుగా ఉంచుతాయి. అందువల్ల నిద్రకు ముందు చివరి గంటలో ఇలాంటి పరికరాలకు దూరంగా ఉంచడం మంచిది.

ఆలస్యంగా నిద్రిస్తే..

వారాంతాల్లో ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా మేల్కొనడం కూడా పిల్లల నిద్ర చక్రాన్ని ప్రభావితం చేస్తుంది. వారంలో నిద్రించే సమయానికి, వారాంతపు నిద్ర సమయానికి మధ్య ఎక్కువ తేడా ఉంటే సోషల్ జెట్ లాగ్ వంటి పరిస్థితి ఏర్పడుతుంది. శని వారం, ఆదివారం ఎక్కువసేపు నిద్రించిన తర్వాత సోమవారం సాధారణ సమయానికి నిద్రపోవడం పిల్లలకు కష్టంగా మారుతుంది. అందుకే ప్రతిరోజూ దాదాపు ఒకే సమయానికి మేల్కొనేలా చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయం సహజమైన సూర్యకాంతిలో కొంతసేపు గడపడం శరీర జీవ గడియారాన్ని క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది. అలాగే భోజనం, ఆటలు, విశ్రాంతి, నిద్ర సమయాలను సాధ్యమైనంత వరకు ఒకే విధంగా కొనసాగించడం కూడా ముఖ్యం.

నిద్రించే సమయంలో ఇలా చేస్తే..

నిద్రించే సమయంలో పిల్లలు నీళ్లు కావాలి, మరో కథ చెప్పాలి, తినడానికి ఏదైనా కావాలి అంటూ పదేపదే సమయం తీసుకోవడం సాధారణంగా కనిపిస్తుంది. అయితే ఇలా నిద్రను ఆలస్యం చేయడం అలవాటుగా మారితే సమస్య మరింత పెరుగుతుంది. స్నానం, దంతాలను తోముకోవడం, కథ చదవడం, దీపాలు ఆర్పడం వంటి పనులను ప్రతిరోజూ దాదాపు ఒకే క్రమంలో చేయడం ద్వారా నిద్ర సమయం వచ్చిందనే సంకేతం పిల్లల మెదడుకు అందుతుంది. కొంతమంది పిల్లలు తల్లిదండ్రులు పక్కన నిద్రించడం, టీవీ ఆన్‌లో ఉండడం లేదా ఊయల ఊపడం వంటి ప్రత్యేక పరిస్థితులు లేకుండా నిద్రపోలేరు. ఇలాంటి అలవాట్లను ఒక్కసారిగా మార్చడం కంటే క్రమంగా తగ్గించడం సులభంగా ఉంటుంది.పగటి అలవాట్లు ఎలా ఉన్నాయి..

పిల్లల రాత్రి నిద్రపై పగటి అలవాట్లు కూడా ప్రభావం చూపుతాయి. రోజులో తగినంత శారీరక శ్రమ లేకపోవడం, సహజమైన వెలుతురులో ఎక్కువ సమయం గడపక పోవడం వల్ల సాయంత్రానికి నిద్ర అవసరం తగినంతగా పెరగదు. అందువల్ల పిల్లలకు వయసుకు తగిన శారీరక కార్యకలాపాలు, బయట సహజమైన వెలుతురులో గడిపే సమయం ఉండేలా చూడాలి. మధ్యాహ్నం నిద్రపోయే సమయంపైనా శ్రద్ధ అవసరం. కోలా, ఎనర్జీ డ్రింక్స్, కొన్ని చాక్లెట్లలో ఉండే కెఫీన్ కూడా సున్నితంగా స్పందించే పిల్లల్లో నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. అయితే పిల్లల్లో గురక, ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది, నోటి ద్వారా శ్వాస తీసుకోవడం, అశాంతిగా నిద్రపోవడం, ఉదయం తలనొప్పి లేదా పగటి పూట అధిక నిద్రమత్తు వంటి లక్షణాలు నిరంతరం కనిపిస్తే వాటిని సాధారణ నిద్ర అలవాట్ల సమస్యగా తీసుకోకూడదు. ఇలాంటి సందర్భాల్లో వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

ఐబీఎస్ సమస్య ఉన్నవారికి ఎంతో మేలు చేసే
సత్తు.. ఎలా ఉపయోగపడుతుందంటే.



ఇర్రిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్)తో బాధపడేవారిలో కడుపునొప్పి, ఉబ్బరం, అధిక గ్యాస్, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు తరచూ కనిపిస్తుంటాయి. ఈ సమస్యలను నియంత్రించేందుకు ఆహారంలో కొన్ని మార్పులు చేయడం, ఒత్తిడిని తగ్గించడం, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. ఈ నేపథ్యంలో మన దేశంలో చాలా కాలంగా ఉపయోగిస్తున్న సత్తు కూడా జీర్ణవ్యవస్థకు ఉపయోగకరమైన ఆహారంగా నిపుణులు సూచిస్తున్నారు. శనగలను పొడిగా వేయించి తయారు చేసే సత్తులో పీచు, మొక్కల ఆధారిత ప్రొటీన్లు, ఇతర పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా మలబద్ధకంతో కూడిన ఐబీఎస్ ఉన్నవారికి తగిన మోతాదులో సత్తు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు.

పీచు, రెసిస్టెంట్ స్టార్చ్..

సత్తులో ఉండే కరిగే పీచు, రెసిస్టెంట్ స్టార్చ్ పేగుల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి పేగుల్లో నీటిని గ్రహించి మలాన్ని సులభంగా బయటకు వెళ్లేలా చేయడంలో తోడ్పడతాయి. రెసిస్టెంట్ స్టార్చ్ పెద్దపేగుకు చేరిన తర్వాత అక్కడి మంచి బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమై ఉపయోగకరమైన షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్లుగా మారుతుంది. ఇవి పెద్దపేగు ఆరోగ్యానికి, పేగుల లోపలి పొరను బలోపేతం చేయడానికి సహాయపడతాయి.

అయితే ఐబీఎస్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఒకే రకమైన ఆహారం సరిపోదు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు సత్తును తక్కువ మోతాదుతో ప్రారంభించడం మంచిది.

రేవంత్ రెడ్డి లక్కీ భాస్కర్ సీఎం అచ్చ కాంగ్రెసోళ్లు వేరే సీఎంను పెట్టుకోండి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



అసెంబ్లీ సమావేశాలు దుశ్శాసన పర్వాన్ని తలపించాయని.. ప్రధాన ప్రతిపక్షం గొంతు అసెంబ్లీలో వినిపించకుండా కుట్ర చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. వన్ సైడ్ అసెంబ్లీ సమావేశాలు జరుపుకుని ప్రజాస్వామ్య బద్దంగా నడిపామని శ్రీధర్ బాబు అంటున్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప అసెంబ్లీలో ఏమీ జరగలేదు. 463 పేజీల క్యూర్ బిల్లును అర్ధ గంటలో పాస్ చేశారు. హామీల అమలులో విఫలం అనే టీ షర్టులు వేసుకుంటే తప్పు ఏంటి...? రాహుల్ గాంధీ రాతలు, ఫోటోలు ఉన్న టీ షర్టులు వేసుకుని ఎందుకు పార్లమెంట్ కు వెళ్లారు. దేశంలో అన్ని అసెంబ్లీలు పార్లమెంట్ సాంప్రదాయాలు పాటిస్తాయి. మమ్మల్ని అసెంబ్లీ గేటు వద్ద ఎందుకు ఆపారు. మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి గొంతు నులిమిన పోలీసులపై ఎందుకు కేసు పెట్టలేదు. డీజీపీ ఆట విక రాజ్యం నడుపుతున్నారు . చావు డప్పు పేరుతో కేసీఆర్ ఇంటిపై దాడి చేశారు. పోలీసులు రేవంత్ రెడ్డి తొత్తులుగా మారారు. రేవంత్ రెడ్డికి పెయిడ్ బ్యాచ్ లా పోలీసులు మారారని ఎమ్మెల్యే వేముల ఫైర్ అయ్యారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

మమ్మల్ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసి బీజేపీ వాళ్లను అసెంబ్లీలో పెట్టుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అయ్యి అసెంబ్లీని నడిపించుకున్నారు. రేవంత్ రెడ్డి రిబ్బన్ రెడ్డిగా మారారు. బీజేపీతో కుమ్మక్కు అయ్యి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురువుకు డైవర్షన్ పాలిటిక్స్ చేయడం అలవాటన్నారు.కేటీఆర్ ఇచ్చిన ఆఫర్ కు రేవంత్ రెడ్డి సిద్ధమా..కేసీఆర్ కుటుంబం ఆస్తులు, రేవంత్ రెడ్డి కుటుంబం ఆస్తులపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధంగా ఉన్నారా.. అని ఎమ్మెల్యే వేముల ప్రశ్నించారు. కేసీఆర్ 300 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయలేదని తేలితే రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా... కేసీఆర్ 300 ఎకరాల భూమి కబ్జా చేశారని తేలితే మేము అంతా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కేటీఆర్ ఇచ్చిన ఆఫర్ కు రేవంత్ రెడ్డి సిద్ధమా... అని సవాల్ విసిరారు.

భూముల వద్దకు వెళ్ళడానికి కాంగ్రెస్ ఎంఎ ీలు, ఎమ్మెల్సీలకు ఏం సంబంధమని వేముల ప్రశ్నించారు. జణ్వాడ భూముల వద్దకు వెళ్లడానికి ప్రజా భవన్ లో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు రెడీగా ఉన్నారు. కేసీఆర్,కే టీఆర్ ,హరీష్ భూముల వద్దకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపడానికి రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. మన్నే క్రిశాంక్ ఇంటి తాళాలు పగలగొట్టారు.. మీరు పోలీసులా. దొంగలా.

. రేవంత్ రెడ్డి కుటు ంబం అవినీతి బయటకు రావద్దని ఇదంతా చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సోదరుడు కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమిని 7 కోట్లకే కట్టబెట్టారు. రేవంత్ రెడ్డి మొఘల్ చక్రవర్తి,హిట్లర్ లా వ్యవహరిస్తున్నారు అని ఫైర్ అయ్యారు.

6 నెలల్లో ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక! - దానం నాగేందర్ ముందున్న మార్గమేంటి?



ఖైరతాబాద్ :ఖైరతాబాద్ నియోజకవర్గానికి బై ఎలక్షన్ (ఉపఎన్నిక) అనివార్యం కానుంది. శాసనసభ్యుడు దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించబోనంటూ ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఆరు నెలల్లోపు బై ఎలక్షన్ నిర్వహించనున్నారు.నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో హైకోర్టు తీర్పు కారణంగా దానంకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కోర్టు తీర్పు అనంతరం దానం నాగేందర్ ఈ పరిస్థితిని చాలా చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ఖైరతాబాద్‌కు బై ఎలక్షన్? వస్తే తానే బరిలో ఉంటానంటూ చెప్పారు.ముందస్తు వ్యూహం2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, 2024 మార్చిలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. అనంతరం సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. హస్తం పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ శాసనసభ్యులు స్పీకర్‌ను రెండేళ్ల క్రితమే కోరిన విషయం తెలిసిందే.ఎంపీగా పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ బీ-ఫారం ఇచ్చినందువల్ల అనర్హత వేటు పడుతుందని దానం నాగేందర్ అనుకున్నారు. కోర్టు అనర్హత వేటు వేసినప్పటికీ అందుకు సిద్ధంగా ఉండాలన్న వ్యూహంతోనే ఆయన గుంభనంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఖైరతాబాద్‌కు ఒకవేళ బై ఎలక్షన్ వస్తే దానం నాగేందర్ పోటీ చేస్తే ఆయన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది పదోసారి అవుతుంది.ఫుల్ జోష్‌లో బీఆర్ఎస్ శ్రేణులు దానంపై అనర్హత వేటు పడటంతో తెలంగాణ భవన్ వద్ద భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతలు శుక్రవారం సంబురాలు చేసుకున్నారు. తమ పోరాటం ఫలించిందని, ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ రాజకీయాలకు ఇది చెంపపెట్టు అని ఖైరతాబాద్ బీఆర్ఎస్? ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య విజయందానం నాగేందర్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయమని బీజేపీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఓటర్ల ప్రజాస్వామ్యం కోసం చేసిన పోరాటం ఫలించింది అని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సలేం జరిగిందంటేదానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్‌శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన విషయం తెలిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించగా, దానంపై హైకోర్టు శుక్రవారం అనర్హత వేటు వేసింది. ఈ మేరకు దానంపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ వెలువరించిన తీర్పులను రద్దు చేస్తూ హైకోర్టు 91 పేజీల తీర్పు వెలువరించింది. స్పీకర్ తీర్పును రద్దు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి?, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లను అనుమతించింది. 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి అనర్హత అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది.బీఆర్?ఎస్? సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలంది. ఈ ఉత్తర్వుల కాపీని స్పీకర్ సెక్రటరీకి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై మంత్రి సీతక్క ఆదేశాలివే



హైదరాబాద్, సెప్టెంబర్ 19: ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. త్వరలో మల్లూరు క్షేత్రంలో మంత్రి పర్యటించనున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత అభివృద్ధి పనుల డిజైన్‌ను ఖరారు చేయనున్నారు. ఈ క్రమంలో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. కళ్యాణ మండపం, డార్మిటరీ, అన్నదాన సత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత ఆలయ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.ఆలయ చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు. నిర్మాణ పనులకు ముందుగా రాక్ టెస్ట్ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. రాక్ టెస్ట్ నివేదిక ఆధారంగా తదుపరి సాంకేతిక అంశాలను ఖరారు చేసే అవకాశం ఉంది. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలతో, భక్తులకు అసౌకర్యం లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

హఫీజ్‌పేట ఘటన - హోంగార్డు ఆనంద్ అరెస్ట్



హైదరాబాద్ :శివారు హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్‌లో ఓ హోంగార్డు దాష్టీకం వెలుగులోకి వచ్చింది. ఓ మహిళపై హోంగార్డు దౌర్జన్యంగా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లి అమానుషంగా ప్రవర్తించిన ఘటన పలు విమర్శలకు తావిచ్చింది. మహిళపై దాడి చేసిన దృశ్యాలను స్థానికులు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది.మహిళ తప్పు చేస్తే చట్టపరంగా శిక్షించాలే కానీ రోడ్డుపై ఇలా అమానుషంగా దౌర్జన్యంగా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లడంపై స్థానికులు మండిపడుతున్నారు. బాధ్యుడైన హోంగార్డుపై తక్షణమే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హోంగార్డు ఉద్యోగం నుంచి తొలగింపు, అరెస్టుహఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఘటనపై అధికారుల విచారణ కొనసాగుతోంది. మహిళపై దాడి చేసిన వ్యక్తిని రాష్ట్ర పోలీస్ శాఖకు చెందిన హోంగార్డు ఆనంద్‌గా గుర్తించారు. హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్‌లో డిప్యూటేషన్‌పై అతడు విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ఘటనలో హోంగార్డు ఆనంద్‌పై మియాపూర్ ఠాణాలో కేసు నమోదైంది. ఈ ఘటన అనంతరం హోంగార్డును తిరిగి మాతృశాఖకు రైల్వే అధికారులు పంపించేశారు. అతడిపై నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి

హైదరాబాద్ :పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపెట్టు అన్న కిషన్ రెడ్డి గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు.
కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.



'లక్కీ'గా ఎంపికైనంత మాత్రాన ఇల్లు రాదట! - ఇందిరమ్మ లబ్ధిదారులకు కొత్త టెన్షన్

హైదరాబాద్: ఇందిరమ్మ టవర్స్?లో ఫ్లాట్ల కోసం దరఖాస్తు గడువు ఆగస్టు 15తోనే ముగిసింది. నగరవ్యాప్తంగా వీటి కోసం 60 వేల మందికి పైగా అప్లై చేసుకున్నారు. అప్పటి నుంచి అధికారిక పరిశీలనలో తమ పేర్లు ఉంటాయో లేదోనని దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.నగర పరిధిలో సొంత ఇల్లు, భూమి లేదా కారు ఉండకూడదనే నిబంధనపై అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన ప్రకటనలే వారి టెన్షన్?కు కారణం. అయితే ధ్రువీకరణ ప్రక్రియలో కొన్ని లోపాలు వెలువడ్డాయి. వాస్తవానికి దరఖాస్తు చేసుకున్న వారికి భూమి లేకపోయినా రికార్డుల్లో ఉన్నట్లు, ఇతరుల వాహనాలను వీరి పేరిట చూపించడం జరిగింది.లోపాలను సరి చేసుకోవడానికి దరఖాస్తుదారులు మళ్లీ హౌసింగ్ బోర్డు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి



వచ్చింది. చివరకు ఆన్‌లైన్? ద్వారా ఫిర్యాదులు సమర్పించేందుకు అవకాశం కల్పించడంతో కొంత ఉపశమనం లభించింది. ధ్రువీకరణలో సుమారు 40 వేల మందిని అనర్హులుగా తేల్చారు. మిగిలిన 20 వేల మంది అభ్యర్థులతోనే డ్రా ప్రక్రియను కొనసాగించారు. ఆగస్టు 27 నుంచి 31 మధ్య జరిగిన ఈ ప్రక్రియలోనూ దాదాపు 10 వేల మందిని ఎంపిక చేశారు. ఇందులో భాగంగా తొలుత ప్రతి నియోజకవర్గానికి 480 మందిని 'సెలెక్ట్?' జాబితాలో చేర్చగా, మరో 120 మందిని 'వెయిటింగ్ లిస్టు'లో ఉంచారు.అధికారుల చొరవ కోసం నిరీక్షణఇలా ఇళ్ల కోసం ఎంపికైన వారి ముఖాల్లోనూ సంతోషం లేకుండా పోయింది. ఎందుకంటే తదుపరి మరోసారి సర్వే నిర్వహిస్తామని అధికారులు ప్రకటించడమే ఇందుకు కారణం. ముఖ్యంగా ఇరుగుపొరుగు వారు అభ్యంతరాలు వ్యక్తం చేసినా లేదా సర్వేలో అభ్యర్థి అనర్హుడిగా తేలినా ఇల్లు దక్కదని చెబుతున్నారు. వీరికి బదులుగా వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి ఇళ్లను కేటాయించడం జరుగుతుందని అధికారులు ప్రకటించడం ఎంపికైన వారిని కలవరపాటుకు గురి చేస్తోంది. ఫలితంగా లాటరీలో సెలెక్ట్ అయిన వారు ఆగస్టు మొదటి వారం నుంచే ఆధార్, ఆదాయం, కుల ధ్రువీకరణ, గ్యాస్ బిల్లులు వంటి పత్రాలను పట్టుకొని ఇప్పటికీ అధికారుల చొరవ కోసం పడిగాపులు కాస్తున్నారు."ఇందిరమ్మ టవర్స్?లో ఫ్లాట్ల కోసం గత నెలలో నిర్వహించిన లాటరీలో మా పేరు వచ్చింది. దీంతో మేము ఎంతో సంతోషించాం. అయితే కేవలం ఎంపికైనంత మాత్రాన ఇల్లు వస్తుందని గ్యారెంటీ లేదని, అధికారులు మా ప్రస్తుత నివాసానికి వచ్చి మరోసారి సర్వే చేస్తారని తర్వాత తెలిసింది. వారం రోజుల క్రితమే అధికారులు మా ఇంటికొచ్చి తనిఖీ చేశారు. కానీ మాకు కచ్చితంగా ఇల్లు వస్తుందో లేదో స్పష్టం చేయలేదు. పైగా మేము అనర్హులమని పొరుగువారు ఫిర్యాదు చేసినా ఇల్లు రాకుండా పోయే ప్రమాదం ఉందట. ఇలాంటి పరిస్థితుల్లో సంతోషంగా ఎలా ఉండగలం?" బాద్ నియోజకవర్గంలో ఇంటింటి సర్వే పూర్తయింది.

ఏవియేషన్ రంగంలో తెలంగాణ యువతకు లక్కీ ఛాన్స్!

హైదరాబాద్, సెప్టెంబర్ 19: తెలంగాణ విద్యార్థులకు విమానయాన రంగంలో అంతర్జాతీయ స్థాయి అవకాశాలు, అత్యుత్తమ శిక్షణ కల్పించే లక్ష్యంతో సాంకేతిక విద్యాశాఖ కీలక అడుగు వేసింది. హైదరాబాద్ పాత ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న 'తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ' తో సాంకేతిక విద్యా శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు డా. కే. కేశవ రావు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.సమగ్ర శిక్షణ: జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ మూడేళ్ల డిప్లొమా ప్రోగ్రామ్ చదువుతున్న విద్యా ర్థులకు పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా ప్రత్యక్ష శిక్షణ ఇస్తారుథియరీ, ప్రాక్టికల్స్: విద్యార్థులకు తరగతి గది థియరీతో పాటు ల్యాబ్ ప్రాక్టికల్స్, ఆధునిక ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్‌పై ప్రత్యక్ష ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ కల్పిస్తారు.2,100 గంటల ఇండస్ట్రియల్ ట్రైనింగ్: డిప్లొమా చివరి ఏడాదిలో భాగంగా లో ఏడాది పాటు దాదాపు 2,100 గంటల నిడివితో ప్రత్యక్ష ప్రాక్టికల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ పొందే అవకాశం కల్పిస్తున్నారు.భద్రతా ప్రమాణాలు: విమానాల నిర్వహణలో ఏవియేషన్ సేఫ్టీ, సెక్యూరిటీ ప్రమాణాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు. ఈ శిక్షణ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ) నిబంధనలకు అనుగుణంగా సాగుతుంది.ఉపాధి అవకాశాలు: ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ప్రముఖ ఎయిర్‌లైన్స్, ఎంఆర్ఓలు, ఏరోస్పేస్ రంగాంశాలతో నేరుగా అనుసంధానం ఏర్పడుతుందిఐదేళ్ల కాలపరిమితి: సాంకేతిక విద్యాశాఖ – మధ్య కుదిరిన ఈ అవగాహన ఒప్పందం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. 90 శాతం హాజరుతో పాటు ఉత్తమ పనితీరు ప్రమాణాలు కనబరిచిన విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అందజేస్తారు.



రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు

హైదరాబాద్, సెప్టెంబర్ 19: సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు. ముందు కేసీఆర్ కుటుంబంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ సుద్దపూస మాటలు ఆపాలని కేంద్ర మంత్రి అన్నారు.



పొత్తూర్ లాజిస్టిక్ పార్క్ నడుపుతోంది కేటీఆర్ అని.. కొంతమందితో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు నడుపుతున్నారని తెలిపారు. ఖానాపూర్‌లో టికెట్ మార్చడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్ర అడ్వాకేట్లు అన్న కేటీఆర్.. ఇప్పుడు వాళ్లతోనే ఎందుకు గడుపుతున్నారని నిలదీశారు. ఈరోజు రోజ్‌గార్ మేళా ద్వారా రెండు వందల మందికిపైగా ఉద్యోగ పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో నిరుపేద బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యం అవుతుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఆ ఎన్నికలో బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం - అక్రమాలు జరిగాయని హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

రంగారెడ్డి జిల్లా:రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫామ్‌హౌస్ భూములను కాంగ్రెస్ బృందం పరిశీలించింది. సీనియర్ నేత కోదండ రెడ్డి నేతృత్వంలోని బృందం ఈ భూముల పరిశీలన కోసం వెళ్లింది. అయితే కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని పక్కకు తప్పించడంతో కాంగ్రెస్ బృందం భూములు పరిశీలించింది.జన్వాడ వద్ద బుల్కాపూర్ నాలా ఆక్రమణలకు గురైందని, ఈ నాలా వాటర్ హుస్సేన్ సాగర్?లో కలవాల్సి ఉందని, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్న శర్వత్ తెలిపారు. బుల్కాపూర్ నాలాపై ఆక్రమణలు జరిగి ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని పోరాడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీ అనిల్



యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మల్లు రవి, ఆది శ్రీనివాస్ పలువురు భూములను పరిశీలించారు."అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడి వచ్చాం. ఫామ్‌హౌస్‌ను నాలాపై కట్టారు. ఫామ్‌హౌస్ నిర్మాణానికి అనుమతులు లేవు. ఫామ్‌హౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదు. ఫామ్‌హౌస్ భూ లెక్కలు తేలుస్తాం" - మల్లు రవి, ఎంపీజన్వాడ ఫామ్‌హౌస్ భవన నిర్మాణానికి అనుమతి లేదుజన్వాడ భూములపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసిన ఎంపీ జన్వాడలో అక్రమ ఫాంహౌస్‌లు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఇక్కడ భవన నిర్మాణానికి అనుమతి లేదని మున్సిపల్ కమిషనర్?కు ఫోన్‌లో చెప్పారు. గతంలో అడిగితే సర్పంచ్ అనుమతితో నిర్మించుకున్నట్లు యజమాని చెప్పారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి కేటీఆర్‌కు బినామీ అని ఎంపీ చామల పేర్కొన్నారు.ఫామ్‌హౌస్ వద్దకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారుని, ఇన్ని ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఎలా కట్టుకున్నారని చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. సర్వే నంబర్ 311, 301, 313లో అక్రమాలు జరిగితే నిగ్గు తేలుస్తామని సవాల్ చేశారు. ఈ భూములన్ని సత్యం రామలింగరాజువని, డీ అండ్ యూ కంపెనీ పేరు మీద భూములు ట్రాన్స్‌ఫర్ చేశారని చామల తెలిపారు. వేరే కంపెనీ నుంచి ఈ భూములను ప్రదీప్‌రెడ్డి పేరుపై ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని, 111 జీవోతో సత్యం రామలింగరాజు ఆస్తులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.సత్యం రామలింగరాజు కంపెనీ నుంచి ఈ భూములు రాజేష్‌కు బదిలీ అయ్యాయని, రాజేష్ నుంచి ఈ భూములు ప్రదీప్‌రెడ్డికి బదిలీ అయ్యాయని తెలిపారు. ఈ భూములు కేటీఆర్‌కు స్నేహితుడు ఇచ్చినట్లు ఆధారాలు లేవని, అధికార దుర్వినియోగం చేసి కేటీఆర్, హరీశ్‌రావు భూములు కొల్లగొట్టారని విమర్శించారు.

జనరల్ న్యూస్

కోహ్లీతో పోలికేంటి బాస్.. ఈ లెక్కలు చూస్తే మెంటలెక్కిపోద్దంతే..!



క్రికెట్ ప్రపంచంలో విరాట్ కోహ్లీ, జో రూట్ పేర్లు ఎప్పుడూ చర్చనీయాంశమే. బ్యాటింగ్‌లో వీరు సృష్టించిన రికార్డులపై నిత్యం పోలికలు వస్తూనే ఉంటాయి. అయితే తాజాగా టెస్ట్ కెప్టెన్సీ విషయంలోనూ ఈ ఇద్దరు దిగ్గజాల మధ్య సరికొత్త పోలిక తెరపైకి వచ్చింది. పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించడంతో.. జో రూట్ టెస్టుల్లో సారథిగా తన 68వ మ్యాచ్‌ను పూర్తి చేసుకున్నాడు. విశేషమేమిటంటే.. 2022లో కెప్టెన్సీ నుంచి తప్పుకున్న భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా సరిగ్గా 68 టెస్టులకే సారథ్యం వహించాడు. సమాన సంఖ్యలో మ్యాచ్‌లకు నాయకత్వం వహించిన నేపథ్యంలో, టెస్ట్ సారథిగా వీరిలో ఎవరు బెస్ట్ అనే చర్చ క్రికెట్ వర్గాల్లో మొదలైంది

గణాంకాల్లో కోహ్లీదే తిరుగులేని ఆధిపత్యం

మ్యాచ్‌ల సంఖ్య ఒక్కటే అయినప్పటికీ, విజయాల శాతం పరంగా కోహ్లీ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచాడు. 68 టెస్టుల్లో భారత్‌ను నడిపించిన విరాట్.. ఏకంగా 40 విజయాలు సాధించి, 17 ఓటములు, 11 డ్రాలతో 58.82శాతం విన్నింగ్ పర్సంటేజీని నమోదు చేశాడు. భారత టెస్ట్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన సారథిగా నిలిచాడు. మరోవైపు ఇంగ్లాండ్ కెప్టెన్‌గా 68 మ్యాచ్‌ల్లో రూట్ 30 విజయాలు, 27 ఓటములు, 11 డ్రాలతో 44.1శాతం గెలుపు శాతాన్ని కలిగి ఉన్నాడు. ముఖాముఖి పోరులో మాత్రం ఈ ఇద్దరు దిగ్గజాలు చెరో 6 విజయాలతో సమవుజ్జీలుగా నిలిచారు.ఇంగ్లాండ్ రికార్డుల్లో జో రూట్ చరిత్రఅలిస్టర్ కుక్ తర్వాత 2017లో పగ్గాలు చేపట్టిన జో రూట్.. 2022 వరకు 64 టెస్టులకు సారథ్యం వహించి 27 విజయాలు అందించాడన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. తాజాగా సాధించిన విజయంతో మొత్తం 30 గెలుపులను ఖాతాలో వేసుకున్న రూట్.. మైకేల్ వాన్ (26 విజయాలు) రికార్డును అధిగమించి ఇంగ్లాండ్ తరఫున అత్యధిక టెస్టు విజయాలు అందించిన సారథిగా చరిత్ర సృష్టించాడు. కెప్టెన్సీ ఒత్తిడిలోనూ దాదాపు 47 సగటుతో పరుగులు రాబట్టడం అతనిలోని అద్భుత నిలకడకు నిదర్శనం.టెస్ట్ క్రికెట్‌ను శాసించిన కోహ్లీ శకంమహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ తర్వాత 2014లో టెస్ట్ పగ్గాలు అందుకున్న విరాట్ కోహ్లీ.. భారత జట్టు రూపురేఖలనే మార్చేశాడు. స్వదేశంలో ఆడిన మొత్తం 11 టెస్ట్ సిరీస్‌లలోనూ భారత్‌ను అజేయంగా నిలిపాడు. అంతేకాకుండా 2018-19లో ఆస్ట్రేలియా గడ్డపై చారిత్రక టెస్ట్ సిరీస్ విజయాన్ని సాధించిన తొలి ఆసియా కెప్టెన్‌గా రికార్డుకెక్కాడు. 2016 నుంచి 2021 వరకు వరుసగా ఐదేళ్లపాటు టీమిండియాను ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానంలో నిలిపిన ఘనత కోహ్లీకే దక్కుతుంది. భారత్‌ను తొలి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేర్చడంతో పాటు, సారథిగా అత్యధికంగా ఏడు డబుల్ సెంచరీలు బాదిన రికార్డునూ సొంతం చేసుకున్నాడు.మొత్తంగా చూస్తే.. గణాంకాలు, విజయాల పరంగా కోహ్లీ రికార్డు తిరుగులేనిదిగా నిలిస్తే.. ఇంగ్లాండ్ క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా జో రూట్ తనదైన ముద్ర వేశాడు. 2025లో కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు పూర్తిగా వీడ్కోలు పలకడంతో అతని రికార్డులు అక్కడితో ఆగగా, ప్రస్తుతం మళ్లీ పగ్గాలు అందుకున్న జో రూట్‌కు టెస్టుల్లో తన విజయాల సంఖ్యను మరింత పెంచుకునే అవకాశం మిగిలి ఉంది.

పసిపిల్లల ఆరోగ్యంతో చెలగాటమా..? నెస్లే ఇండియాపై FSSAI బిగ్ యాక్షన్.. 3 కేసులు నమోదు!



న్యూఢిల్లీ: శిశువుల ఫార్ములా ఆహార ఉత్పత్తులకు సంబంధించి నెస్లే ఇండియాపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఖీూూ×) చర్యలు ప్రారంభించింది. నెస్లేకు చెందిన శిశు పోషకాహార ఉత్పత్తులకు సంబంధించి మూడు వేర్వేరు విచారణ కేసులను నమోదు చేసినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించింది.ఖీూూ× పరిశీలనలో నాన్ ఎక్సెల్లా ప్రో స్టేజ్-1, లాక్టోజెన్ ప్రో-1 ఉత్పత్తుల ప్రచారం, లేబుళ్లపై ఉన్న కొన్ని వాదనలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాన్ ఎక్సెల్లా ప్రో స్టేజ్-1కు సంబంధించి 'ఐదు హెచ్ఎంవోలు', 'వే ప్రోటీన్' వంటి అంశాలను ప్రచారంలో ప్రస్తావించినట్లు అధికారులు తెలిపారు. లాక్టోజెన్ ప్రో-1 విషయంలో 'వే ప్రోటీన్ సులభంగా జీర్ణమవుతుంది' అనే వాదనను పరిశీలించినట్లు పేర్కొన్నారు.ఈ వాదనలు శిశు ఆహార ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా లేవని ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. శిశు పోషకాహారానికి సంబంధించిన 2020 నిబంధనల్లోని నాలుగో నిబంధనలోని రెండో ఉపనిబంధన, అలాగే శిశు పాల ప్రత్యామ్నాయాల చట్టంలోని సంబంధిత నిబంధనలను ప్రస్తావించింది.మరో కేసు తదుపరి దశ శిశు ఫార్ములా ఆహారం పోషక ప్రమాణాలకు సంబంధించినది. నెస్లే తయారు చేసిన ఒక నమూనాను ప్రయోగశాలలో పరీక్షించగా, అందులో బయోటిన్ పరిమాణం నిర్దేశిత ప్రమాణం కంటే తక్కువగా ఉన్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. అదే నమూనాను మరోసారి సూచిత ప్రయోగశాలకు పంపి పరీక్షించగా, అక్కడ కూడా నిర్దేశిత స్థాయి కంటే తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది.అయితే, నెస్లే ఇండియా తమ ఉత్పత్తులు వర్తించే నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని స్పష్టం చేసింది. సంబంధిత ఉత్పత్తుల లేబుళ్లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ నిపుణుల కమిటీ ఆమోదం ఉందని కంపెనీ తెలిపింది. కాగా, ఈ మూడు కేసుల్లో తదుపరి విచారణ, నిర్ణయం చట్టపరమైన ప్రక్రియలో భాగంగా కొనసాగనుంది.

ఆసియా కప్ 2027కి 6 జట్లు ఖరారు.. లక్కీ ఛాన్స్ పట్టేసిన నేపాట్ టీం..!



వన్డే ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్ 2027 (ూంఱు జబజూ 2027) టోర్నీలో పాల్గొనే మొత్తం 6 జట్ల వివరాలు అధికారికంగా ఖరారయ్యాయి. గతంలో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో 8 జట్లు బరిలో దిగగా, ఈసారి మాత్రం 6 జట్లకు మాత్రమే అవకాశం లభించింది. బంగ్లాదేశ్ (ఢీుఅస్త్రశ్రీుఽవంష్ట్ర) ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత క్రికెట్ జట్టు (ుముఎ ×అఽఱు) తో పాటు పాకిస్థాన్ (శ్రీలంక (, అఫ్గానిస్థాన్ (ూటస్త్రష్ట్రుఅఱర్ఁుఅ) జట్లకు నేరుగా ప్రవేశం దక్కింది. ఈ జాబితాలో ఆఖరి స్థానం కోసం జరిగిన ఏసీసీ ప్రీమియర్ కప్ తుది పోరు అత్యంత ఆసక్తికరంగా సాగింది.మలేషియా లోని బాయుమాస్ ఓవల్ మైదానంలో 10 అసోసియేట్ దేశాల మధ్య ఈ టోర్నీ నిర్వహించారు. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 12 వరకు సాగిన ఈ సిరీస్‌లో నేపాల్ జట్టు ఫైనల్ చేరింది. తుది పోరులో యూఏఈ (ఖూఱు) జట్టుపై 44 పరుగుల తేడాతో విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది.నేపాల్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ఆసిఫ్ షేక్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. కెప్టెన్ సందీప్) సారథ్యంలోని ఈ జట్టు స్థిరమైన ప్రదర్శనతో ఆసియా కప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది.నేపాల్ క్రికెట్ చరిత్రలో ఈ టోర్నీకి అర్హత సాధించడం కేవలం రెండోసారి మాత్రమే కావడం విశేషం. సరిగ్గా 2023వ సంవత్సరంలో తొలిసారిగా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన ఈ జట్టు, అప్పట్లో భారత్ అలాగే పాకిస్థాన్ జట్లతో తలపడింది.అప్పట్లో ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించలేకపోయినప్పటికీ, గడిచిన మూడేళ్ల కాలంలో ఆటతీరును మెరుగుపరుచుకుంది. ఇప్పుడు మరింత అనుభవంతో బరిలోకి దిగుతున్న నేపాల్ జట్టు, అగ్రశ్రేణి జట్లకు గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది.

బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:



విషయంలో చాలా మంది ఈ పొరపాటు చేస్తారు. ఈఎంఐ మొత్తం చిన్న మొత్తమే కదా, ఒక నెల ఆలస్యంగా చెల్లించినా పెద్ద సమస్యేమీ కాదని వారు అనుకుంటారు. డబ్బు కొరత, తేదీని మర్చిపోవడం వంటి కారణాల వల్ల వారు జుఏ× మొత్తాన్ని ఆలస్యంగా చెల్లించవచ్చు. కానీ ఈ చిన్న పొరపాటు పెద్ద నష్టాలకు కారణం కావచ్చు. ఇక్కడ నష్టం కేవలం డబ్బును కోల్పోవడం మాత్రమే కాదు. క్రెడిట్ స్కోర్‌లో తగ్గుదల కూడా ఒక పెద్ద నష్టమే. క్రెడిట్ కార్డ్ బిల్లు లేదా లోన్ వాయిదా చెల్లించేటప్పుడు ప్రజలు తరచుగా కేవలం రూ. 500 లేదా రూ. 1,000 వంటి చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటారు.ఇంత చిన్న మొత్తం మన ఆర్థిక పరిస్థితిలో ఏ పెద్ద మార్పు తెస్తుంది? అని చాలా మంది అనుకుంటారు. కానీ మీ 'క్రెడిట్ హెల్త్' విషయానికి వస్తే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. మీరు చిన్న మొత్తాలను తేలికగా తీసుకుంటే, మీరు తప్పు చేస్తున్నట్లే. ఒక చిన్న అజాగ్రత్త కూడా మీ ఆర్థిక భవిష్యత్తుపై చెడు ప్రభావాన్ని చూపి, మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గించగలదు.చెల్లించాల్సిన మొత్తం కంటే సమయమే ముఖ్యం:బకాయి ఉన్న బిల్లు మొత్తం కంటే అది ఎంతకాలంగా చెల్లించకుండా ఉంది అనేది చాలా ముఖ్యం. మీ చెల్లింపులు ఎంతకాలంగా ఆలస్యం అవుతున్నాయి అన్నదే అత్యంత ముఖ్యమైన అంశం. ఆలస్యంగా చెల్లింపులు చేయడం అలవాటుగా మారితే, అది నేరుగా మీ క్రెడిట్ స్కోర్‌ను తగ్గిస్తుంది. వాస్తవానికి, మీ తిరిగి చెల్లింపుల చరిత్రే మీ ఆర్థిక విశ్వసనీయతను నిర్ణయిస్తుంది. ఇందులో ఏవైనా లోపాలు ఉంటే, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల వద్ద మీ విశ్వసనీయత తగ్గుతుంది.భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ బ్యూరోలు ఉన్నాయి. అవి: ట్రాన్స్‌యూనియన్ సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సిఆర్ఐఎఫ్ హైమార్క్. ఈ కంపెనీలు వినియోగదారుల లావాదేవీలు, రుణ తిరిగి చెల్లింపుల రికార్డుల ఆధారంగా మీ క్రెడిట్ స్కోర్‌ను 300 నుండి 900 వరకు నిర్ణయిస్తాయి. చెల్లింపు సమయానికి చేయనప్పుడు ఆ సమాచారం ఈ బ్యూరోలకు నివేదిస్తాయి. దీంతో మీ స్కోర్ తగ్గడం ప్రారంభమవుతుంది.

బిల్లు చెల్లింపును మరచిపోయిన వెంటనే చేయవలసిన పనులు:

మీరు వాయిదా చెల్లింపును మరచిపోతే నష్టాలను నివారించడానికి కొన్ని తక్షణ చర్యలు తీసుకోవాలి. మొదటిది, మీరు బకాయి ఉన్న బిల్లును ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలి. దానిని మరుసటి రోజుకు ఎప్పుడూ వాయిదా వేయకూడదు. రెండవది బిల్లు చెల్లించిన తర్వాత ఏవైనా ఆలస్య రుసుములు లేదా జరిమానాలు ఉన్నాయేమో తనిఖీ చేయాలి. ఏవైనా అదనపు రుసుములు ఉంటే, వాటిని మీరు వెంటనే చెల్లించాలి.మూడవ ముఖ్యమైన విషయం ఏమిటంటే చెల్లింపు చేసిన తర్వాత రుణదాత రికార్డులను తనిఖీ చేసి, మీ ఖాతా అప్‌డేట్ అయినట్లు నిర్ధారించుకోవడం. నాలుగవ విషయం ఏమిటంటే ఏవైనా తప్పుడు నమోదులు ఉన్నాయేమో చూడటానికి మీ క్రెడిట్ రిపోర్ట్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం. ఐదవ, అత్యంత ముఖ్యమైన విషయం

భారత్-అఫ్గన్ మ్యాచ్?ను టార్గెట్ చేసిన బ్లాక్ మాఫియా.. 19 మంది అరెస్ట్



భారత్ అలాగే అఫ్గానిస్తాన్ జట్ల మధ్య జరిగిన టీ20 క్రికెట్ సిరీస్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది. ఈ సిరీస్ విజయవంతంగా ముగిసినప్పటికీ, మరోవైపు ఢిల్లీ పోలీసులకు ఒక పెద్ద సవాలు ఎదురైంది. క్రికెట్ మ్యాచ్‌లంటే చాలు టికెట్ల కోసం అభిమానులు ఎగబడుతుంటారు. అధికారిక వెబ్‌సైట్లలో టికెట్లు క్షణాల్లో అయిపోతుండటంతో ఇదే అదనుగా భావించిన కొందరు కేటుగాళ్లు బ్లాక్ మార్కెటింగ్‌కు తెరలేపారు. ఈ అక్రమ దందాను అణచివేయడానికి ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగారు. అరుణ్ జైట్లీ స్టేడియం పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎంతో వ్యూహాత్మకంగా ఈ దందాను అడ్డుకున్నారు.పోలీసులు సాధారణ ప్రజల మాదిరిగా డికాయ్ ఆపరేషన్ నిర్వహించారు. నకిలీ వినియోగదారులుగా వెళ్లి టికెట్ల బ్లాక్ మార్కెటింగ్ బాగోటాన్ని బయటపెట్టారు. ఢిల్లీ గేట్ మెట్రో స్టేషన్ అలాగే ఎంజీ మార్గ్ ప్రాంతాల్లో నిరంతరం గస్తీ కాశారు. స్టేడియానికి వచ్చే ప్రేక్షకులను అదునుగా తీసుకుని భారీ ధరలకు టికెట్లు విక్రయిస్తున్న మోసగాళ్ల గుట్టు రట్టు చేశారు. మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో మొత్తం 19 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 71 మ్యాచ్ టికెట్లతో పాటు రూ.7400ల నగదును స్వాధీనం చేసుకున్నారు.ఈ సిరీస్‌లో భాగంగా సెప్టెంబర్ 13, 15 అలాగే 17 తేదీలలో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో 3 మ్యాచ్‌లు జరిగాయి. మ్యాచ్ తేదీలతో సంబంధం లేకుండా పోలీసులు మొదటి రోజు నుంచి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మొదటి మ్యాచ్ ముగిసిన మరుసటి రోజు 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 29 టికెట్లు లభించాయి. రెండో మ్యాచ్ రోజు మరో 10 మందిని అరెస్ట్ చేసి 31 టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. చివరి మ్యాచ్ రోజు కూడా నిఘా కొనసాగించి 4 గురు నిందితులను అరెస్ట్ చేశారు.అధికారిక ధర కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా డబ్బులు వసూలు చేస్తూ అమాయక ప్రేక్షకులను మోసం చేస్తున్న ఈ ముఠాల ఆటకట్టించారు. స్టేడియం వెలుపల అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం ద్వారా భారీ మోసానికి తెరపడింది. పట్టుబడిన నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పర్యాటకులు అలాగే సాధారణ

ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు



ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖీజ (ఖఅశీఎ ్శీబతీ జబర్శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖీజ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ఈమీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ? ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖీజ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖీజ లేదా ఖీజ ఖజూఘీవకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

హౌస్‌మేట్స్ ఎంగిలి చేసిన గ్లాసులు కడిగిన నాగార్జున.. రోహిత్‌కు ఇచ్చిపడేశారుగా



బిగ్ బాస్ సీజన్ 10 ఆసక్తికరంగా సాగుతుంది. హౌస్ మేట్స్ మధ్య విభేదాలు తొలి రోజు నుంచే మొదలయ్యాయి. హౌస్ లో రెండు టీమ్స్ డివైడ్ చేశారు బిగ్ బాస్. అలాగే హౌస్ లో ఇప్పటికే ముగ్గురు హౌస్ మేట్స్ గా కన్ఫర్మ్ అయ్యారు. రోహిత్, వంశీ, రామ్ ప్రసాద్. ఇక శనివారం , ఆదివారం హోస్ట్ నాగార్జున వచ్చి హౌస్ మేట్స్ కు క్లాస్ తీసుకుంటారన్న విషయం తెలిసిందే. మొదటి శనివారం అంటే నేడు నాగ్ బిగ్ బాస్ స్టేజ్ మీదకు వచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రోమోను విడుదల చేశారు. అయితే ఈ ప్రోమోలో నాగ్ రోహిత్ కు గట్టిగానే ఇచ్చిపడేశారు. ముందుగా హౌస్ లో హౌస్ మేట్స్ అయినా ముగ్గురిని గార్డెన్ ఏరియాకు పిలిచారు. ముగ్గురికి కంగ్రాట్స్ చెప్పి ముగ్గురికి మిల్క్ షేక్స్ ఇచ్చారు. ఫాస్ట్ గా తాగేసేయమని చెప్పారు నాగ్. ముగ్గురు ఆ మిల్క్ షేక్స్ తాగిన తర్వాత ఆ గ్లాసులను స్టేజ్ పైకి తీసుకొచ్చారు.ఆ గ్లాసులను స్వయంగా నాగార్జున కడిగారు. స్టేజ్ పై నాగ్ హౌస్ మేట్స్ తాగిన ఎంగిలి గ్లాసులు కడటంతో అక్కడ ఉన్నవారు షాక్ అయ్యారు. నాగ్ చేసిన పనికి కంటెస్టెంట్స్ చప్పట్లు కొట్టారు. ఏ పని తక్కువ కాదు.. ఏ పని చిన్నది కాదు. ఎంగిలి గ్లాసులు , ప్లేట్స్ కడిగాను అని చెప్పడం కరెక్ట్ కాదు అని రోహిత్ కు క్లాస్ తీసుకున్నారు నాగార్జున. అలాంటి ఉద్దేశం ఉంటే హౌస్ లో ఉండొద్దు అని అన్నారు నాగార్జున. మీ ఎంగిలి ప్లేట్స్ నేను కడగాలి అనే ఆలోచనలు కరెక్ట్ కాదు అన్నారు నాగ్.అలాగే ఝాన్సీని లేపి నువ్వు ఏం విన్నావ్ అని అడగ్గా.. మీరు ఎంగిలి చేసినవి నేను ఎందుకు కడగాలి అని అన్నాడు అని చెప్పింది. ఆతర్వాత శాలినిని స్టోర్ రూమ్ కు పంపించి ఎంగిలి కాఫ్స్ తెప్పించారు నాగ్.. అయితే ఎంగిలి అంటే నేను ఏమన్నన్నంటే అంటూ రోహిత్ ఎదో చెప్పబోతుంటే.. వర్డ్స్ గురించి కాదు.. అయినా నీ డ్యూటీ ఏంటి రోహిత్ .? అని నాగ్ ప్రశ్నించారు. ఈ సీజన్ లో రియాక్షన్ తో పాటు వెంటనే శిక్ష కూడా ఉంటుందని అన్నారు నాగ్. ఆతర్వాత త్రిగుణ్ ను లేపి పిల్ల బచ్చా, డొల్ల రాజా, స్టెరాయిడ్ డొల్ల అని నాగ్ అనగానే. తప్పు నాదే క్షమాపణ అడుగుతా సార్ అని త్రిగుణ్ అన్నాడు . గార్డెన్ ఏరియాలో ఓ టైర్ పెట్టి దాన్ని పైకి ఎత్తి పట్టుకొని నేను చెప్పే వరకు తిరుగుతూ ఉండు అని చెప్పారు నాగ్ ఈ ప్రోమో చూస్తుంటే ఈ రోజు హౌస్ లో ఉన్న వారికి నాగ్ గట్టిగానే ఇచ్చిపడేశారని అర్థమవుతుంది.

నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేస్తారనుకోలేదు.. ఇరగదీశాడు : రామ్ లక్ష్మణ్ మాస్టర్స్



న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. నాని గారి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ గారు చాలా కొత్తగా డిజైన్ చేశారు. రెండు జడలు వేసుకున్న హీరోను ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడలేదు. మాకు కూడా అది చాలా కొత్తగా అనిపించింది. నాని గారు ప్రేక్షకులకు కొత్తదనం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. నాని గారు ఈ స్థాయిలో యాక్షన్ చేయడం ఇదే మొదటిసారి. ఇందులో యాక్షన్ సీన్స్ చాలా హెవీగా ఉంటాయి. 'దసరా' కంటే మూడు రెట్లు ఎక్కువ యాక్షన్ ఉంటుంది.

జడలతో యాక్షన్ సీక్వెన్స్ చేయడం మామూలు విషయం కాదు. యాక్షన్ చేస్తున్నప్పుడు ఆ జడలు రూపులకు, ముఖానికి తగులుతుంటాయి. అలాంటి యాక్షన్ సీక్వెన్స్ చేయడం మాకు కూడా కొత్త అనుభవమే. మా అసిస్టెంట్‌కు కూడా అలాంటి జడలు వేయించి అందులో ఉండే కష్టం తెలుసుకుని మరీ యాక్షన్‌ను కంపోజ్ చేశాం. నాని గారి కెరీర్‌లోనే ఇంత కష్టం ఎప్పుడూ పడలేదు. ప్రతి విషయంలో తన 100 శాతం కష్టపడ్డాడు. ఎన్ని టేక్స్ అయినా చేయాలని మనసులో ఫిక్స్ అయ్యాడు. నిజంగా నాని ఇంత కష్టపడతాడని మేం ఊహించుకోలేదు. అంత గొప్పగా ఈ సినిమా కోసం కష్టపడ్డాడు అన్నారు.నాని బేర్ బాడీతో చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. అవి స్క్రీన్‌పై చేయడం అంత ఈజీ కాదు. బాడీ బిల్డింగ్ చేయాలి. డైటింగ్‌లో ఉండాలి. ఇందులోనూ దర్శకుడు శ్రీకాంత్ తనకు అనుకున్నది వచ్చేంతవరకు రాజీపడరు. శ్రీకాంత్ తీసుకున్న విజన్‌కు నాని 100 శాతం న్యాయం చేశారు. అందులో మేం భాగమవడం అదృష్టంగా భావిస్తున్నాం. మా యాక్షన్ బ్లాక్స్ పూర్తి చేయడానికి దాదాపు పది రోజులు పట్టింది. ఇందులో కొత్త మనుషులు, కొత్త బాడీ లాంగ్వేజ్.. అంతా కొత్తగానే ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఎంచుకున్న కథ సహజంగానే యాక్షన్‌ను

మగవాళ్ళకి కూడా పీరియడ్స్ రావాలి.. శ్రుతిహాసన్ సెన్సేషనల్ కామెంట్స్



రామ్ పోతినేని హీరోయిన్‌గా సంయుక్త
తొలిసారి దర్శకత్వం కూడా వహిస్తున్న హీరో రామ్
సంయుక్త పుట్టినరోజున చిత్రబృందం అధికారిక ప్రకటన
సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న సినిమా
రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో నిర్మాణం
ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'చ=ూూూ23'. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. ప్రముఖ నటి సంయుక్తను కథానాయికగా ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడటం విశేషం.సంయుక్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు.నియో-నోయర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో సైకలాజికల్ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు కనిపించని సరికొత్త అవతార్‌లో రామ్ ఈ సినిమాలో అలెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమెరించనున్నారని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా కూడా ఈ చిత్రం ఆయన కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి. సినిమాల్లోకి వచ్చిన తర్వాత ఈ సమస్య తనకు మరింత ఇబ్బందికరంగా మారిందని శ్రుతి హాసన్ చెప్పుకొచ్చింది. ముఖ్యంగా షూటింగ్ సమయంలో యాక్షన్



కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో ఎంఎస్ రాజు తెరకెక్కించిన చిత్రం 'అగధ'. శ్రీ ఆదిపరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, షిజు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఆగస్ట్‌లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ సినిమా వచ్చే వారం (సెప్టెంబర్ 25) నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది.థియేట్రికల్‌గా 'అగధ' మూవీ మంచి విజయాన్ని అందుకుంది. సస్పెన్స్, డివైన్, మిస్టిక్ థ్రిల్లర్‌గా 'అగధ' ఆడియెన్స్‌ని ఆకట్టుకుంది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి పాత్రలతో పాటుగా ఇతర కారెక్టర్స్ కూడా ప్రేక్షకుల్ని మెప్పించాయి. ఎం ఎస్ రాజు తెరకెక్కించిన విధానం, కెమెరా వర్క్, బీజీఎం ఇలా అన్నీ కూడా సినిమా విజయంలో కీలక పాత్రను పోషించాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రాన్ని జీ5 తన ప్రేక్షకులకు అందిస్తోంది. ఈ డివైన్ బ్లాక్ బస్టర్ మూవీ సెప్టెంబర్ 25 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది.ఈ సినిమాలో కామాక్షి రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీకి నాని చమిడిశెట్టి కెమెరామెన్‌గా, జునైద్ సిద్ధిఖీ ఎడిటర్‌గా వర్క్ చేశారు. ఈ చిత్రానికి రాకేష్ వెంకటాపురం సంగీతాన్ని అందించారు.

ఓటీటీలోకి రీసెంట్ డివైన్ బ్లాక్ బస్టర్ అగధ.. స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే


ఆమె చాలా తెలివైంది.. ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.

తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

అతను చాలా అందంగా ఉంటాడు.. స్టార్ హీరోపై మనసుపడ్డ తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా సౌత్, నార్త్ ఇండస్ట్రీల్లో తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరిస్తున్న ఈ అందాల భామ.. వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతోంది. తాజాగా 'ది వ్యూస్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. హీరో సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమన్నా చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో తన కో-స్టార్ సిద్ధార్థ్ మల్హోత్రా గురించి మాట్లాడుతూ తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎంతోమంది స్టార్ హీరోలతో కలిసి పనిచేశానని చెప్పిన తమన్నా.. సిద్ధార్థ్ లాంటి అందమైన నటుడిని మాత్రం ఇంతవరకు చూడలేదని ప్రశంసించారు. 'హ్యాండ్‌సమ్' అనే పదానికి సిద్ధార్థ్ మల్హోత్రానే నిలువెత్తు రూపం అన్నట్టుగా ఆమె చేసిన వ్యాఖ్యలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో తన కో-స్టార్ సిద్ధార్థ్ మల్హోత్రా గురించి మాట్లాడుతూ తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.